

ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు :ఆర్థిక స్థోమత లేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని సెంట్రల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పరావస్తు పేర్కొ న్నారు. దర్గామిట్టలోని ఎస్‌టి జోసెఫ్ నర్సింగ్ కాలేజీ ప్రాంగణంలో ఆదివారం వియాని హోమ్, నగరంలోని ప్రముఖ సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్స్, పిఎంపి అసోసియేషన్, భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్, అద్భుత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వియాని హెూమ్ సిస్టర్స్ రూబియా, జయ, రమ, ప్రముఖ వైద్యులు డా.నిజాం, డా.శ్రీధర్ రెడ్డి,

డా.రాధాకష్ణ, డా.ప్రసన్న, డా.రాధిక, మహావీర్ జైన్ జవాన్ మల్ జైన్, అద్భుతా ఫౌండేషన్ సాల్మన్, కోరేశ్, రూడ్స్ చైర్మన్ షేక్ రసూల్, గౌర వాధ్యక్షులు జయప్రకాష్, పీఎంపీలు శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, సి.వీరయ్య, డి. శ్రీని వాసులు, పి.మోహన్, రాము, విలియం, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

బాబు చెబితే ఎక్కడ నుంచైనా పోటీ చేస్తా..!

ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి .
టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎక్కడ నుంచి పోటీచేయాలని చెప్పినా అక్కడ నుంచి పోటీచేస్తానని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల తర్వాత వైసిపి ఎంఎల్ఎలంతా ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. యువ గళం పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి కొందరు నేతలకు ఏమి మాట్లాడాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎవరైనా రాజకీయ నాయకుడు ప్రతిపక్షంపై విమర్శలు చేస్తారని, నెల్లూరు ఎంఎల్ఎ సొంత పార్టీ నేతలపై విమర్శలు చేయడానికి పార్టీ కార్యాలయాన్ని వాడుకుంటున్నారన్నారు. అనిల్‌కుమార్ వైసిపికి చెందిన నేతలు, వారి ఇళ్లలోని మహిళల గురించి మాట్లాడుతున్నారన్నారు. ఇది నెల్లూరు రాజకీయ సంస్కృతి కాదన్నారు. ఎన్నికల్లో టిక్కెట్‌కు తనకు పోటీవస్తున్నారని భావించి కుటుంబంలోని స్త్రీల గురించి మాట్లా డడం ఎంతవరకు సమంజమన్నారు. ఈ ధోరణి బాధా కరమన్నారు. మంచి సంప్రదాయం కాదన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు తెలియ చెప్పేందుకు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనైతిక పాలన.. దోపిడీ జరుగుతోం దన్నారు. త్వరలోనే దీనికి మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుం దన్నారు. టిడిపికి చెందిన ముగ్గురు శాసనసభ్యులను వైసిపి వైపు తిప్పుకున్నారని, ఆ ముగ్గురి చేత రాజీనామా చేయించారా అని ప్రశ్నించారు. తాము ఇంకా ఏడాది అధికారం ఉన్నా.. వద్దని బయటకు వచ్చామన్నారు. మొదట ఆ ముగ్గురు టిడిపి ఎంఎల్ఎల చేత రాజీనామా చేయించండి .. ఆ తర్వాత మమ్మల్ని అడగాల న్నారు. నేను గతంలో నెల్లూరు.. రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి నుంచి పోటీ చేశానని, ఆరు సారుల ఎంఎల్ఎగా

ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి

గెలిచానన్నారు. కొన్ని సార్లు ఓడి పోయా నన్నారు. చంద్రబాబు ఆదేశిస్తే ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేయమన్నా అందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఒక వేళ పది నియోజకవర్గాల గెలుపు బాధ్యతను అప్పగిస్తే ఆ పని చేస్తానన్నారు. 1983లో టిడిపి నుంచి నెల్లూరు నుంచి పోటీ చేసి గెలిచానని, రాజకీయాల నుంచి విరమిం చుకునే ముందు నెల్లూరు నుంచి పోటీ చేయాలని తాను భావిస్తున్నానన్నారు. తన రాజకీయ జీవితం మొదలైన నెల్లూరు లోని ముగింపు కూడా కావాలని అనుకుంటు న్నానన్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, గంజాయి విచ్చలవిడిగా సరఫరా అవుతుందన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దు

సిపిఎం, సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు
బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రయత్నంలో భాగంగా ప్రజల సొమ్మును దోచుకోవడం సిగ్గుచేటని వామపక్ష నాయకులు విమర్శించారు. ఆదివారం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ వామపక్ష నాయకులు వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఎం, సిపిఐ, జిల్లా కార్యదర్శులు మూలం రమేష్, దామ అంకయ్య మాట్లాడుతూ బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లును దేశంలోని అనేక రాష్ట్రాలు

ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

వ్యతిరేకిం చాయన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించడం దుర్మార్గమన్నారు. ఆ సంస్కరణ బిల్లుతో ప్రజలపై భారాలు మోపుతూ గత సంవత్సరం మూడున్నర వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా విద్యుత్ బిల్లులు వేసి ప్రజల నుంచి డబ్బును వసూలు చేయడం సరికాదన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యుత్ సంస్కరణల పేరుతో అదనపు బిల్లులు ద్వారా ప్రజల నుంచి దాదాపు రూ. 10 వేల కోట్లు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడం సరికాదన్నారు. ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీలు అధికంగా వసూలు చేయాలనుకోవడం దారుణమన్నారు. ప్రజలు ఇలాంటి విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా తమ నిరసనలు తెలియజే యాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనిల్.. నోరు అదుపులో పెట్టుకో..!

మేం మాట్లాడితే తట్టుకోలేవు.. - టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
నెల్లూరు నగర ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ నోరు అదుపులో పెట్టు కోవాలని, లేదంటే అదే స్థాయిలో తాము మాట్లాడాల్సి వస్తుందని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 136 రోజులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలు ఎక్కడికక్కడ ఘనస్వాగతం పలుకుతు న్నారన్నారు. తమ సమస్యలు చెప్పుకుంటూ జనం నీరాజనాలు పలుకుతున్నారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చూసి వైసిపి మంత్రులు, ఎంఎల్ఎలు కల్లు తాగిన కోతుల్లాగా చిందులు వేస్తున్నారన్నారు.

మీడియాతో మాట్లాడుతోన్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

అనిల్ కుమార్ యాదవ్ భాషను జిల్లా ప్రజలు అసహ్యహిం చుకుంటున్నారన్నారు. భాష మార్చుకోవాలని హితవు పలికారు. ఇంత చిన్న వయసులో అంతమంచి పదవి వస్తే దానిని నగర ప్రజల అభివద్ధి కోసం ఉపయోగించకుండా, ఎంతసేపు నారా లోకేష్‌ను, ప్రతిపక్ష నేతలను తిట్టడానికి ఉపయోగిస్తున్నందుకు నెల్లూరు నగర ప్రజలు ఎందుకు ఇటువంటి శాసనసభ్యుడిని ఎన్నుకున్నామా అని బాధపడుతు న్నారన్నారు. అనిల్‌కి పాత మిత్రుడిగా చెబుతున్నా.. ఇక ఉండేది 9 నెలలే కాబట్టి, ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకోవాలన్నారు. ఆ తర్వాత మళ్లీ ఎలాగో నువ్వు శాసనసభ్యుడిగా గెలిచే ప్రసక్తే లేదన్నారు. తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటో తమకు తెలుసని. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తాము విజయం సాధించడం ఖాయమన్నారు. లోకేష్‌ను విమర్శిస్తే నీకు ఒరిగేదేమీ లేదన్నారు. తాము మాట్లాడటం మొదటు పెడితే మరోలా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం..

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు
విలీనం పేరుతో ప్రభుత్వం పాఠశాలల సంఖ్య తగ్గించే దిశగా ఆలోచన చేస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయే ప్రమాదం ఉందని, ఆ ప్రమాదాన్ని ఉపాధ్యాయులు గుర్తించి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే దిశగా ఆలోచన చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాల యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగాన్ని , ఉపాధ్యాయ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందన్నారు. పాఠశాల విద్యారంగం పట్ల గొడ్డలిపెట్టులాంటి జిఒ నెం. 117ను అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ జిఒను అమలు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకొని ప్రాథమిక పాఠశాలలను

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపుల్ సెక్రటరి వ్యవహారం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని, దీనిని ప్రభుత్వం పసిగట్టి ఆయనను ఆ బాధ్యత నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలన్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సిపిఎస్, జిపిఎస్‌లు ప్రత్యామ్నాయం కాదని, జిపిఎస్ అమలును యుటిఎఫ్ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసు కోవాల న్నారు. యూటిఎఫ్ నిర్వహించిన కార్యవర్గ సమాశంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలు, విజయవంతం చేసుకొనేందుకు చేయాల్సిన కృషి తదితర అంశాలపై చర్యలు నిర్వహించు కున్నామన్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.వెంకేటేశ్వర్లు, కోశాధికారి ఎ.మురళీధరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు, కుటుంబ సంక్షేమ సంఘం సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మంత్రి 'కాకాణి' పరామర్శ..!

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి సీనియర్ నాయ కుడిని వ్యవసాయ శాఖ మం త్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని వరిగొండ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఒబ్బారె డ్డి సురేష్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మంత్రి గోవర్ధన్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఆరోగ్య పరిస్థితుల గురించి సుబ్బారె డ్డిని అడిగి తెలు సుకున్నారు.మంత్రి వెంట నాయకులు గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి ఉన్నారు..

దళితవాడలో పందుల బెడద

ప్రజాశక్తి-అల్లూరు
మండల కేంద్రంలోని దళితవాడలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీలు లేని కారణంగా మురికి నీరు నిల్వ ఉండడంతో అందులో పందులు బీభత్సం సృష్టిస్తున్నాయని తెలిపారు. యజమానులకు పలుమార్లు ఈ సమస్యను తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. రోడ్లలో సంచరించే క్రమంలో అమాంతంగా అవి దూసుకురావడంతో పందులను చూసి హడలిపోతున్నామని వివరించారు. అవి విచ్చలవిడిగా సంచరిస్తున్న కారణంగా పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని బోరున విలపిస్తున్నారు. ముఖ్యంగా మెదడువాపు జబ్బులు అలాగే పలు వ్యాధులు సోకే ప్రమాదముందన్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ దళిత వాడల్లో అంతేకదా.. అంటూ కొట్టి పారేస్తున్నారని సమా ధానమిస్తూ తప్పించుకుని వెళు తున్నారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పందుల యజమానులపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

'యువగళం' పాదయాత్రను జయప్రదం చేయండి : సోమిరెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు
జులై 1,2 తేదీల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగే లోకేష్‌బాబు యువగళం పాద యాత్రను జయప్రదం చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని బోగోలు కష్ణారెడ్డి కళ్యాణ మండపంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం దిశా నిర్దేశం చేశారు. ఈనెల 30, జూలై నెల 1,2 తేదీల్లో పాదయాత్ర జరుగుతుం దన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాల న్నారు. యువగళం పాదయాత్రను టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రజాగళంగా మార్చారని ఆయన కొనియాడారు. స్థానిక వైసిపి ఎంఎల్ఎల అవినీతి, అక్రమాలను ఎండగడు తున్నా రన్నారు. పాదయాత్రకు ప్రభుత్వం, పోలీ సులు అడుగడుగునా అవాంతరాలు సష్టించినా ప్రజలు విజయవంతం చేశారని తెలిపారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

శ్రీవాణి ట్రస్ట్‌లో భారీ అవినీతి : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు : తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్‌లో రూ. 100 కోట్ల అవినీతి జరిగిందని టిడిపి రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. ఆదివారం ఆయన నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు బ్రాహ్మణ సంక్షేమం కోసం బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 285 కోట్లు ఖర్చు చేస్తే జగన్ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేసి బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించారన్నారు. యువగళం పాదయాత్రలో వెంకటగిరిలో బ్రాహ్మణుల సమస్యలపై నారాలోకేష్ సాను కూలంగా విని స్పందించారన్నారు. సీబీఐ ఛార్జ్ షీట్ లో తన మతాన్ని క్రిస్టియన్ గా చూపిన జగన్ తిరుమలలో డిక్లరేషన్లో సంతకం చేయక పోవడం ద్వారా అటు క్రిస్టియన్ మతాన్ని, ఇటు హిందు మత సంప్ర దాయాలను పాటిం చకుండా మత సంప్రదాయాల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభి స్తున్నాడని దుయ్య బట్టారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, క్రెడిట్ సొసైటీ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధ, పెనుబర్తి సాయిరాం, వేములపాటి విజయ్, ఎం వేణు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

చెన్నకేశవులను సన్మానిస్తున్న ఇంటూరి

దళితులపై దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి -కందుకూరు
మనరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలు, దాడులను అరికట్టాలన్నారు. వారిపై జరుగుతున్న దాడులు, వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు చెన్నకేశవులు వెల్లడించారు. ఈ అంశాలన్నింటిపై 22వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, అందుకు సహకరిం చాలని కోరారు. అనంతరం చెన్నకేశవులు నాగేశ్వర రావును సత్కరించారు. నాగేశ్వరరావు కూడా చెన్నకేశవులును సత్కరిం చారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, 5వ వార్డు అధ్యక్షులు దాసరి ప్రమోద్, మణికే మాల్యాద్రి, లింగాబాత్తిన మాల్యాద్రి ఉన్నారు.


లే అవట్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

జగనన్న లే అవుట్ పరిశీలన

ప్రజాశక్తి - కందుకూరు
కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న ఇళ్ల స్థలాలు లే అవుట్‌ను సిపిఐ బందం పరిశీలించింది. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మున్సిపాలిటీ నుంచి 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండి కందుకూరు పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలు ఇవ్వటం వల్ల పేదలకు ఇక్కడ నివాసానికి మొగ్గు చూపడం లేదన్నారు. ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కే మురళీకష్ణ ,ఆనంద్ మోహన్, సిపిఐ నాయకులు కె రాము, కోటేశ్వరరావు, మాధవ, మనీ ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేద్దాం..

ప్రజాశక్తి -కందుకూరు
టిడిపి ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు కోరారు. నేడు నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారెంటీ రథచైతన్య యాత్ర, పల్లె నిద్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. కారక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సలాం, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు షేక్ మున్నా, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్,నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

కాపుల్లో చిచ్చు పెట్టేందుకు

రంగంలోకి 'ముద్రగడ'..!

జనసేన నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : కాపుల్లో చిచ్చుపెట్ట డానికే ముద్రగడ పద్మనాభంను వైసిపి రంగంలోకి దించిందని, నెల్లూరు సిటి జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్‌రెడ్డి విమర్శించారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమం 309వ రోజున 9వ డివిజన్ నవాబుపేట, షిరిడీ సాయిబాబా నగర్ లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వారాహి విజయ యాత్ర చేపట్టిన పవన్ కళ్యాణ్ ఉభయగోదావరి జిల్లాల్లో లభిస్తున్న అపూర్వ ఆదరణ చూసి వైసిపి ప్రభుత్వం తట్టుకోలేక పోతుందన్నారు. తమ మంత్రులు, ఎంఎల్ఎలను ఉసిగొల్పగా వారు మాట్లాడే చవకబారు మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. గమనించి కాపు ఉద్యమ ముసుగు వేసుకుని వైసిపి సన్నిహితంగా ఉంటున్న ముద్రగడ పద్మనాభంతో లేఖలు రాయించే పరిస్థితికి వైసిపి దిగజారిందన్నారు. కాపుల్లో వర్గాలు ఉన్నాయనేలా భ్రమింపజేసి, వారిలో చిచ్చు పెట్టి ప్రయోజనం పొందాలని వైసిపి భావిస్తుం దన్నారు. ఈ డ్రామాలను కాపులందరూ ఎప్పుడో పసిగట్టేసారని, ఏది ఏమైనా సరే ఈసారి పవన్ కళ్యాణ్ అండగా నిలవాలనే దఢ నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. వైసిపి ఇటువంటి కుట్రలను ఎన్ని పన్నినా ధీటుగా ఎదుర్కొనే సత్తా పవనన్నకి ఉందని, ప్రజలందరి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల అనంతరం కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, ఇందులో ఎటువంటి సందేహం లేదని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు.

ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

అల్లూరులో తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి-అల్లూరు
అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగునీటి సమస్యతో ప్రజలుఅష్టకష్టాలు పడుతున్నారు. ప్రధానంగా నగర పంచాయతీ పరిధిలో ఆర్‌అండ్‌బి అధికారులు యంత్రాలతో మెయిన్ రోడ్డు వెడల్పు చేసే క్రమంలో పైపులైన్లు మరమ్మతులకు గురికావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అసలు అల్లూరులో ప్రధాన సమస్య ఏమిటంటే సిమెంట్ రోడ్డు మధ్యలో ఉన్న పైపులు లీకేజీల కారణంగా ఈ దుస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. తద్వారా కొన్ని గ్రామాలలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. ఈ పైప్‌లైన్లు మరమ్మతులు చేయాలంటే సిమెంట్ రోడ్డును పగలగొట్టి రిపేర్లు చేయాల్సి ఉంటుందని తెలియజేస్తున్నారు. ప్రధానంగా రామకృష్ణ డిగ్రీ కళాశాల, బాపూజీ పార్కు, ప్రభుత్వ వైద్యశాల, బీసీ కాలనీ అనేక చోట్ల పైపులైన్లు దెబ్బతినడంతో బారికేట్లను ఏర్పాటు చేశారు. దాదాపు నెలల తరబడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని నగర పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నాం

ఫణికుమార్, నగర పంచాయతీ కమిషనర్

ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్‌ను వివరణ కోరగా ఆర్‌అండ్‌బి అధికారులు ముందస్తు సమాచారం లేకుండా యంత్రాలతో రోడ్డును తవ్వడం వల్ల పైపులైన్లు పూర్తిగా మరమ్మతులకు నోచుకోలేదన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం పట్టణంలోని శ్రీధర్ గార్డెన్ కళ్యాణం మండపంలో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. వాశిలి గ్రామ వైసిపి నాయకుడు మహబూబ్ బాషా కుమారుడు, ఆత్మకూరు మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి మునీర్ బాషా కుమార్తెల వివాహం పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో జరగడంతో వారి వివాహానానికి నాయకులు, ప్రజాప్రతినిధులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మహబూబ్ బాషా తదితరులున్నారు.

మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో మాదకద్రవ్యాలు వినియోగించడం ద్వారా యువత నిర్వీర్యం అవుతుందని కావలి న్యాయస్థానాల మాదకద్రవ్యాల వినియోగం నిషేధ చట్టం సలహా సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ యువత నల్లమందు, గంజాయి, బ్రో న్ షుగర్ ఇలాంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పౌరలు ఎక్సైజ్ శాఖ కలిసికట్టుగా గ్రామాల్లో ప్రజలను యువతను, మత్తు పానీయాలు సేవించడం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

రోడ్డు పనులు చేపట్టిన మాలేపాటి

- అడ్డుకున్న ఆర్అండ్‌బి అధికారులు

ప్రజాశక్తి-కావలి : తుమ్మలపెంట రోడ్డు ఎన్నో ఏళ్లుగా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంటే, పనులు చేయాలంటూ టిడిపి పలుమార్లు ఆందోళనలు చేసినా స్థానిక ఎం.ఎల్.ఎ. పట్టించుకోకపోయే సరికి తీరప్రాంత గ్రామాల ప్రజల ఇబ్బందులు చూడలేక టిడిపి కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదివారం తన స్వంత ఖర్చులతో జెసిబిలు పిలిపించి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. అయితే ఆయన చేసే పనులు ఆపేందుకు సాయంత్రంలోపే చేపట్టిన మాలేపాటి సుబ్బానాయుడును కావలి ఆర్అండ్‌బి ఎఇ భరత్ రెడ్డి కలిశారు. సుబ్బానాయుడు చేపడుతున్న నిర్మాణ పనులను ఆపాలని కోరారు. ఈ మేరకు స్థానిక ప్రజానీకం ఎందుకు ఆపాలని ప్రశ్నిస్తూ ప్రస్తుత ప్రభుత్వం పనులు చేయదని, చేసేవారిని అడ్డు చెప్పడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా ఆర్ అండ్ బి అధికారి మాట్లాడుతూ వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. స్పందించిన సుబ్బానాయుడు మాట్లాడుతూ ఇప్పటికే తమకు, తమ శాసనసభ్యులకు ఇచ్చిన సమయం వృథా అయిపోయిందని, ఇంకా ఏ నమ్మకంతో సమయం అడుగుతున్నారో చెప్పాలని తెలిపారు. మత్స్యకార గ్రామాలు అంటే శాసనసభ్యులకు ఎందుకంత ద్వేషమో చెప్పాలని ప్రశ్నించారు. నిర్మాణ పనుల నిమిత్తం కంకరు, అవసరమైన పరికరాలను ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నాయని, బుధవారం లోపు అధికారులు చర్యలు చేపట్టకపోతే మరుసటి రోజే తానే రోడ్డు నిర్మాణం చేపడు తానని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడిస్తానని హెచ్చరించారు.

సుగర్ లెవెల్ మిషన్ బహూకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోరిక మేరకు రైల్వే క్రీడా మైదానానికి విచ్చేస్తున్న బిట్రగుంట వాకర్ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో షుగర్ లెవెల్ మెజరింగ్ కిట్‌ను, 200 స్ట్రిప్స్ ను వాకర్స్ సభ్యులకు యనమల సుధాకర్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ శేఖర్‌బాబు మాట్లాడుతూ బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యుల కోసం సుగర్ లెవెల్ మిషన్‌ను బహూకరించిన యనమల సుధాకర్‌కు మేధో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ట్రీట్ ను అందజేసిన కుందుర్తి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏకే సుందర్ రాజ్, సత్యనారాయణ, గుత్తి ప్రభాకర్ జీవన్ కుమార్, శేఖర్, శ్రీధర్ మనగాల జనార్దన్ రెడ్డి, మేకల శేఖర్, బత్తుల రవి, చప్పిడి రవి, రాగాల శ్యామ్, శ్రీనివాసులు, ప్రభావతి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామ దేవత పోలేరమ్మ తల్లి దేవస్థానంలో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ వారి సతీమణి సుగుణ పోలేరమ్మకు పొంగళ్లు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల నలుమూలల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సేవాసమితి ఆధ్వర్యంలో 'మంచిమాట'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించే మంచి మాట కార్యక్రమం ఆదివారం పట్టణంలోని మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవచనకర్త ఆధ్యాత్మిక ప్రవచన కర్త రామయ్య స్వామి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెద వెంకట రెడ్డి, గౌరవాధ్యక్షులు గోవిందరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి కె.రవీంద్ర కుమార్, ప్రతినిధులు ఎవివి. వలమయ్య, రమణయ్య, యానాది రెడ్డి, సుబ్రహ్మణ్యం, కెవి. సుబ్బారావు, నారాయణరావు, టి.సుబ్బయ్య, డి.చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస రాజు, భాజారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అయ్యన్న, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్, షేక్ ఇస్మాయిల్, రాంమోహన్ రెడ్డి, రమేష్, మల్లికార్జున, అప్పర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని సాయిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వీరిద్దరూ రాణిమేడ గ్రామానికి చెందిన మోటార్ బైక్ మెకానికులుగా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న కొండాపురం ఎస్ఐ ఎస్ కె ఖాజావలి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... ప్రమాణాలు గ్రామానికి చెందిన అల్లాబక్ష్ కాజా అనీద్ ఒకటేరికి పెద్ద పవన్ నుండి ప్రమాణాలకు వెళుతుండగా సాయిపేట పోలిమేర సమీపంలో పాతి ఉన్న హెచ్చరిక బోర్డును మోటర్ బైక్ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కాజా యువకుడికి కుడి చెయ్యి రెండు చోట్ల విరిగిపోయింది. అలానే అల్లాబక్ష ఆనే ఒకడికి తల నుదురు తలకు వెనుక భాగాన బలమైన గాయాలు తగిలాయని అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు. వీరిద్దరిని మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో కావలి ఏరియా హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అదుపు తప్పి ట్యాంకర్ బోల్తా..

- డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కదిరినాయుడుపల్లి వద్ద నెల్లూరు-ముంబై జాతీయరహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. నెల్లూరు నుండి బళ్లారి వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

అస్థిపంజరం లభ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామ శివారు ప్రాంతంలోని శ్మశాన వాటిక పడమర వైపున ముళ్లపొదల్లో చాపలో చుట్టి ఉన్న అస్థిపంజరం కలకలం రేపింది. చాపలో చుట్టి ఉన్న అస్థిపంజరాన్ని స్థానికులు గమనించారు. ఈ ఘటనపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరినైనా చంపేసి ఇక్కడ పడేసి ఉంటారా.. అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అస్థిపంజరాన్ని పరిశీలించారు. అస్థిపంజరం పూర్తిగా గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో ఎవరిది అనే సమస్యగా మారింది. బిట్రగుంట ఇన్‌ఛార్జి ఎస్ఐ ఆదిలక్ష్మి ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

పందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-జలదంకి : కోడి పందెం స్థావరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న వైనం మండలంలోని వేములపాడులో ఆదివారం చోటుచేసుకుంది. మండలంలో పలు గ్రామాలలో రహస్యంగా కోడిపందేలు నిర్వహిస్తున్నారని ప్రచారం ఉంది. దానికి తోడు పందెం రాయుళ్లు, నిర్వాహకులు పూటుగా మద్యం సేవించి పందేలు నిర్వహిస్తూ గ్రామస్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు, అయితే ఈ పందాలు మాత్రం ఒక్కొక్క గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తూ గ్రామస్తులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఈ ఆగడాలపై సమాచారం అందుకున్న ఎస్ఐ వీరేంద్రబాబు ఈ పందాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. వారికి అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించగా ఐదుగురు పట్టుబడ్డారు. వీరితోపాటు రెండు పందెం పుంజులు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు రూ.2500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు

జిల్లా ఉపరవాణా కమిషనర్ బి.చందర్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవి సెలవులు ముగిసిన నేపథ్యంలో బంధువుల ఇళ్లకు వెళ్లిన అనేక మంది తమ నివాస ప్రాంతాలకు చేరుకొనేందుకు తిరుగు ప్రయాణాలు ప్రారంభించారు. విద్యా సంవత్సరం ఆరంభం కావడంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపే ప్రక్రియ వేగవంతం అయింది. ఈ క్రమంలో పలు ప్రయివేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను తిప్పుతున్నాయి. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన వాహనాలు సైతం అదే మార్గంలో పయనిస్తున్నాయి. ఈ క్రమంలో పలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొనేందేకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రమాదాలను నియంత్రించేందుకు రవాణా శాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో జిల్లా ఉపరవాణా కమిషనర్ బి.చందర్ మాటల్లో ...

ప్రశ్న. రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా అనేక ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెందిన వాహనాలు ప్రయాణికులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అదే సమయంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించే క్రమంలో రవాణా శాఖ అధికారులు బృందాలుగా విడిపోయి పలు చోట్ల వాహనాలను తనిఖీ చేస్తున్నాం. ఈ తనిఖీలల్లో ఇటీవల కాలంలో పలు ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెందిన వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా త్రైమాసిక పన్ను చెల్లించకుండానే ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలు తిరగడంపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నాం. జాతీయ రహదారిలో ఇతర వాహనాల డ్రైవర్ల కళ్లకు ఇబ్బంది కలిగేలా మిరుమిట్లు గొలిపే కాంతివంతమైన లైట్లు కలిగిన వాహనాలపై ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ పై కేసులు నమోదు చేశాం. అదే విధంగా ప్రైవేట్ ట్రావెల్స్ సరుకు రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించి వాటిపై కేసు నమోదు చేశాం. నగరంలోని ప్రయివేట్ పాఠశాలలకు, కళాశాలలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేస్తున్నాం. రవాణా శాఖ నియమనిబంధనలు ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు తాము గుర్తించిన వెంటనే ఆయా వాహనాలను సీజ్ చేయడంతోపాటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలకు నోటీసులు అందజేస్తున్నాం.

ప్రశ్న . రవాణా శాఖకు త్రైమాసిక పన్ను చెల్లించకుండా అక్రమంగా తిరుగుతున్న వాహనాలను ఎన్నింటిని గుర్తించారు. ఆ వాహనాలనుంచి ఎంత మేరకు నగదు వసూలు చేశారు..?

జవాబు. గత వారంలో కూడా త్రైమాసిక పన్ను చెల్లించకుండా తిరుగుతున్న మూడు ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలపై కేసు నమోదు చేశాం. ఈ మాసంలోనే ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న 7 ఏడు వాహనాలపై కేసులు నమోదు చేశాం. దాదాపుగా ఈ వాహనాలపై రూ.30 లక్షల పన్ను పెనాల్టీ వసూలు కావాల్సి ఉందని, రవాణా శాఖకు పెనాల్టి చెల్లించి వాహనాలను విడిపించుకు పోవాలని సదరు వాహన యజమానులకు రవాణా శాఖ నోటీసులు అందజేసింది. ప్రయివేట్ ట్రావెల్స్ వాహన యజమానులు త్రైమాసిక పనులు చెల్లించకపోవడంపై తీవ్రంగా తీవ్రంగా పరిగణించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. జిల్లాలో 2023 జనవరి నుంచి మే వరకు 2286 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. వాహన చోరీని నియంత్రించేందుకు నగరంలో సిసి కెమెరాల ఏర్పాటుకు 105 ప్రదేశాలను గుర్తించాము. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డ్ అవర్ లో బాధితుడికి సహాయ సహకారాలు అందించి కాపాడిన వారికి ప్రోత్సాహకంగా గుడ్ సమారిటరన్ అవార్డు కింద రూ.5వే నగదు బహుమతి, సర్టిఫికెట్ అందజేస్తున్నాం.

ప్రశ్న. నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచే ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా..?

జవాబు. ఇటీవల కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటు, హైమాస్ట్ లైట్లను అమర్చలే చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్, రవాణాశాఖ అధికారులకు సూచించాము. అదే విధంగా విఆర్‌సి కూడలిలో లైటింగ్‌ను మెరుగు పరచడం, ఎస్‌పి కార్యాలయం నుంచి డైకస్ రోడ్డు వరకు తాత్కాలికంగా డివైడర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో ప్రైవేటు బస్సులు ఇష్టానుసారంగా ఆపుతున్నారని, స్టాపింగ్ పాయింట్లను గుర్తించి, అక్కడే నిలుపుదల చేసేలా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించాము. సంగం నుంచి ఆత్మకూరు వెళ్లే మార్గంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించాం. ట్రాఫిక్ పోలీసులకు రేడియం జాకెట్లు, లైట్లు తప్పనిసరిగా అందించాలని, ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు శాశ్వతంగా హోర్డింగులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల ను ఆదేశించాం. యువత వేగంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాము. ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారిపై కూడళ్లను పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించాం.

పోటీలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పొంగూరు మాలిచేలలో వెలసి ఉన్న అచ్చమాంబ పేరంటాల దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎడ్ల బండ లాగుడు పోటీలను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించారు. వారంరోజుల నుండి అచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పొంగళ్లు నిర్వహించి బండలాగు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఎంఎల్ఎను బ్రహ్మోత్సవ నిర్వాహకులు ఆలయ సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. వారంరోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా భక్తులంతా కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంఎల్ఎకు అమ్మవారి జ్ఞాపికను అందచేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. బండలాగుడు పోటీలలో మూడు జతలు ఎడ్లు పాల్గొనగా కడప జిల్లా మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన ఎడ్లు ప్రథమ స్థానం సాధించాయి. కేతిగుంట వాసి మందాడి శ్రీనివాసులునాయుడు రూ.25వేల ప్రథమ బహుమతిని అందజేశారు. రెండవ బహుమతిని బద్వేల్ మండలం గుంతపల్లికి చెందిన ఎడ్లు లాగుగా పొంగూరు సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి రూ.20వేల అందజేయగా, మూడో బహుమతి గోపవరం మండలం గోపవరం ఎడ్లు సాధించగా చుంచులూరు లైటింగ్ శీను రూ.15వేలు అందజేశారు.



మాజీ ఎంఎల్ఎ బొల్లినేనిని సన్మానిస్తున్న నాయకులు

టిడిపిలోనే ఎస్‌సిలకు సముచిత స్థానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి అధికారంలోకి వస్తేనే ఎస్‌సిలకు ఇతరులతో సమానమైన న్యాయం చేకూరుతుందని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. కలిగిరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎస్‌సిల ఆత్మీయ సమావేశానికి వరికుంటపాడు మండలం నుంచి ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సిలకు సముచిత న్యాయం టిడిపితోనే సాధ్యమవుతుందన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపునకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఉదయగిరి కోటపై టిడిపి జెండాను రెపరెపలాడించాలన్నారు. అందుకు ఎస్‌సిలు ముందుండి నడిపించి వారి సత్తా ఏమిటో నిరూపిస్తామని ఎస్‌సిసెల్ అధ్యక్షుడు తాతపూడి లాభాన్, ఎస్‌సిల తరఫున ఆయనకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నందిపాటి ఆరోను, ఎస్‌సిసెల్ సీనియర్ నాయకులు నూనె ప్రసాద, ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి కొనిగిపోగు వెంగయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత నేతల అరెస్టు అన్యాయం

ప్రజాశక్తి-అల్లూరు : సాంఘిక బహిష్కరణకు గురైన దళితులకు నిత్యాసర వస్తువులు తీసుకెళుతున్న అజ్జరపు వాసు, జైభీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు కురివెళ్ల భానుచందర్, దళిత పోరాట కమిటీ సభ్యులను పోలీసులు అరెస్టు చేయడం చాలా దారుణమని జై భీమ్ సేన జిల్లా అధ్యక్షుడు వట్టికాల సందీప్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల రాజమహేంద్రవరం జిల్లాలోని గోకవరం మండలం, తిరుమలాయపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వ్యవహారంలో అగ్రవర్ణాలు దళితులపై దాడులకు పాల్పడ్డారని తెలిపారు. అంతే కాకుండా దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసి నిత్యావసర వస్తువులు, మందులు అందకుండా చేస్తున్నారని మండి పడ్డారు. దళిత నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రోగులకు అండగా 'సంజీవనీ ఆరోగ్య రథం'

ప్రజాశక్తి-జలదంకి : కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని సంజీవనీ ఆరోగ్య రథం రోగులకు వరం లాంటిదని గద్దగుంట చిన్నబయ్య పేర్కొన్నారు. మండలంలోని కేశవరం బందెలదొడ్డి సెంటర్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నబయ్య మాట్లాడుతూ కాకర్ల సురేష్ సేవలను కొనియాడారు. ఆయన శిబిరం ద్వారా అందజేస్తున్న వైద్యం పేదలకు కల్పతరువుల ఉపయోగపడుతుందన్నారు. ఒకవైపు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రోగులకు నిరుపయోగంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సంజీవనీ ఆరోగ్య రథం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తుండడం ప్రభుత్వానికి చెంపపెట్టులా, పేదలకు అపర సంజీవనిలా ఉందన్నారు. ఇక్కడ రోగులకు చిన్నబ్బయ్య పర్యవేక్షణలో నీరు, నీడతో పాటు భోజనం వసతి కూడా నిర్వహించారు. కార్యక్రమంలో గద్దె మాధవరావు, గంట మాధవరావు, మందలపు సుబ్బారావు, కాసు చెంచు నాయుడు, గంట అశోక్, గుణపాటి వెంకట రమణారెడ్డి, వేలమూరి ఉమామహేశ్వర రెడ్డి, తలపనేని మధుసూదన్ రావు, మావిళ్ళపల్లి మదన్, పరిమి శ్రీహరి నాయుడు, లింగంగుంట వెంకటేశ్వర్లు, అంబటి హరిప్రసాద్ నాయుడు తమ్మినేని మహేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ బాలుర, బాలికల, కంపసముద్రం బాలుర వసతి గృహాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన విద్యా సామగ్రిని, ఆట వస్తువులను వైసిపి మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యాభివృద్ధి కోసం పాటుపడుతూ నాడు-నేడు పథకం కింద పాఠశాలల రూపు రేఖలను మార్చి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, విద్యాకానుక కిట్లను ప్రతి ఏడాది అందిస్తున్నారని వివరించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంక్షేమాధికారులు అంకయ్య, సూర్యకుమారి, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

'విద్యుత్ పోరుబాట' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

విద్యుత్ భారాలను ఉపసంహరించాలని, సర్దుబాటు ఛార్జీలను, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఆయా విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాలను వియవంతం చేయాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు, ఎపి రైతుసంఘం మండల కార్యదర్శులు కృష్ణప్రసాద్ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోరాటాలకు కారణాలు లోతుగా పరిశీలిస్తే మే లో వచ్చిన విద్యుత్ బిల్లులను పరిశీలించాలని తెలిపారు. వాడిన విద్యుత్‌కు చెల్లించే ఛార్జీలకు అదనంగా మరో 6 రకాల అదనపు ఛార్జీలను చెల్లించాల్సి వస్తుందన్నారు. ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్ డ్యూటీ, ట్రూఅప్ ఛార్జీలు (11/36), ఇంధన సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు) (5/2021), ఇంధన సర్దుబాటు ఛార్జీలు (4/2023) ఇల్లా ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ అదనపు ఛార్జీలు కేవలం మే నెలకు మాత్రమే పరిమితం కాదని, భవిష్యత్తులో కూడా కొనసాగ బోతున్నాయని స్పష్టం అవుతుందన్నారు. ఎప్పుడో వాడిన సరుకుకు ఖర్చులు పెరిగాయన్న పేరుతో ఇప్పుడు అదనపు ఛార్జీలు వసూలు చేసే విధానం ఏ సరుకుకు లేదని తెలిపారు. ఏ సరుకుకు లేని విధానం విద్యుత్‌కు ఎందుకుండాలన్నారు. ప్రయివేటు విద్యుత్ జనరేషన్ కంపెనీలు, బొగ్గు సరఫరా కంపెనీల ధనదాహానికి రాష్ట్ర ప్రజలను బలి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఉన్న మీటర్లను తొలగించి స్మార్ట్ మీటర్లు (ప్రీ పెయిడ్) పెట్టబోతున్నారని తెలిపారు. వీటి ధర సుమారు రూ.7వేల నుండి రూ.13వేల మధ్యలో ఉంటుందని తెలిపారు. అయితే రూ.37 వేలు 20 సంవత్సరాలలో వసూలు చేస్తారన్నారు. కేవలం స్మార్ట్ మీటర్లు తయారుచేసే అదానీ లాంటి ప్రయివేటు కంపెనీల కోసమే ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఆ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కుదుర్చుకున్నదని తెలిపారు. "ఆత్మనిర్భర భారత్"లో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతించిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు అమలు జరపాలని, విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందన్నారు. ఇది రాష్ట్రం హక్కులను హరించడమవుతుం దని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ వినాశకర విధానాలను వ్యతిరేకించేందుకే ఈ పోరాటమని తెలిపారు.

ఆత్మకూరు అభివృద్ధికి ప్రణాళికలు

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ఈ ఎడిఎఫ్ ద్వారా బయట ప్రాంతాల్లో ఉన్న మన నియోజకవర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తల సహయ సహకారాలు తీసుకుని ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కరటంపాడు సచివాలయం పరిధిలోని కరటంపాడు, సాతానుపల్లి, శ్రీనివాసపురం గ్రామాల్లో ఆయన ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ అందచేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనకు సమస్యలు విన్నవించడంతో వెంటనే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సదరన్ సర్టిఫికెట్లు అవసరమని కొందరు తెలపడంతో వెంటనే ఆ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి వెంటనే వారికి సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, దాని ద్వారా వారికి పించన్లు అందుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఆత్మకూరు నియోజకవర్గానికి రూ.1000 కోట్ల వరకు సంక్షేమ, అభివృద్ధి నిధులను మంజూరు చేశారని, కరటంపాడు సచివాలయానికి రూ.15 కోట్ల వరకు అభివృద్ధి, సంక్షేమ నిధులు అందచేశారని, ఇలాంటి ముఖ్యమంత్రిని అందరూ దీవించాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామని, అంతేకాక ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులం దరిని ఒక తాటిపైకి తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధిపై దృష్టి సారించినట్లు వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంతో సంబంధం ఉన్న ఓ ప్రజాప్రతినిధి ఎడిఎఫ్‌కు రూ.కోటి నిధులు అందచేశారని, అలాగే పలువురు పారిశ్రామికవేత్తలు తమ గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు వస్తున్నారని వివరించారు. డిజిటల్ క్లాస్ రూంలు, లైబ్రరీలు ఏర్పాటుతో పాటు ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో నిర్మించిన ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ సముదాయం ప్రారంభోత్సవం కోసం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారని, వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరుతో నిర్మిస్తున్న ఈ బస్టాండ్ ప్రారంభోత్సవానికి భారీస్థాయిలో తరలి వచ్చి ఆశీర్వాదం, మద్దతు అందచేయడం ఆనందంగా ఉందన్నారు. సుమారు 20 వేల మంది ప్రజలు హాజరైనట్లు వివరించారు. భవిష్యత్తులో ఆత్మకూరు నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధికి శ్రీకారం చుడుతున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం సర్వే ప్రస్తుతం జరుగుతుందని, ప్రజలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ జితేంద్ర నాగ్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఎస్ఐ శివశంకరరావు తదితరులు ఉన్నారు.

విజయవంతంగా 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-అల్లూరు

రాష్ట్రంలో జగనన్న సురక్ష పథకం విజయవంతంగా ముందుకు దూసుకు వెళుతుందని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం స్థానిక ఆర్‌డిఆర్ కాలనీలో ఆయన విస్తృత పర్యటన చేపట్టి ప్రజలతో మమేకమై ప్రతి ఇంటికి వెళ్లి ఆయా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అన్ని సచివాలయ పరిధిలో వైసిపి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే అల్లూరు, దగదర్తి, కావలిలో పర్యటించారు. జగనన్న సురక్ష పథకం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా అన్ని సర్టిఫికెట్లు ఉచితంగా మంజూరు చేస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ అభివృద్ధిపై మొగ్గు చూపుతున్నారని 2024లో విజయం తమదేనని ధీమా వ్యక్తపరిచారు. అనంతరం చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ చంద్ర శేఖర్, ఎంపిడిఒ శ్రీదేవి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్ రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, దర్శిగుంట వెంకయ్య, నార్త్ ఆములూరు సర్పంచ్ షేక్ కరిముల్లా షా ఖాదర్, దాసరి పోలయ్య, పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు సచివాలయంలోని ఎస్‌సి కాలనీలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ జగనన్న సురక్ష పథకంపై సర్వే నిర్వహించారు. ఈ పథకంపై జరిగే సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం గూర్చి ప్రజలకు వివరించాలన్నారు. జగనన్న సురక్ష పథకం కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జూలై 1 నుండి జరిగే ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రతిఒక్కరికీ అందాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనవెంట తహశీల్దారు ఆనందరావు, సచివాలయ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహ నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి రమణయ్య, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని చేర్లోయడవల్లి గ్రామ సచివాలయ పరిధిలోని రావులకొలు గ్రామంలో గ్రామ వలంటీర్లతో జగనన్న సురక్ష కుటుంబాల సర్వే జరిగే కార్యక్రమానికి ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ హాజరయ్యారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ 100 శాతం సర్వే పూర్తి చేయాలని వలంటీర్లుకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో రావులకొల్లు నాయకులు రామిరెడ్డి మోహన్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : సచివాలయం పరిధిలో క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం సర్వేను డ్వామా పిడి వెంకట్రావు పరిశీలించారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై నిర్వహిస్తున్న సర్వే తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ అశోక్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కిషోర్, విఆర్‌ఒ రవి బాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: NAIDUPET
O.S. No. 52 / 2020

Pigilam Muthyalu ....Plaintiff

Vs

The Manager, Corporation Bank, Naidupeta and two others .....Defendants

NOTICE

To
D2. The Zonal Manager,
Corporation Bank,
5/18/2001, Prakash Nagar,
Pappula Veedhi, Nellore,
Andhra Pradesh - 524002

Where as the Pliantiff filed the above Suit for recovery of suit amount of Rs.2,66,625-00 against defendants No. 1 to 3 and the said suit was posted to summons of second defendant to 28-06-2023 and therefore you are here by directed to appear on the said date before 10.30 A.M in the above said court either in person or to an advocate and submits your objections, failing which the above case will be decided an exparte basing on available suit records.

Bathala Suresh,
B.Sc., B.E.d., LLB.,
Advocate for Plaintiff / Naidupeta.